# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 22-05-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **దేశ వ్యాప్తంగా అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ స్టేషన్‌లను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ రోజు ప్రారంభిస్తారు.**

2. **ఆంధ్రప్రదేశ్ లోని విమానాశ్రయాలను ప్రపంచస్థాయి విమానాశ్రయాలుగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.**

3. **తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశించారు.**

4. **ప్రజా సమస్యల పరిష్కారానికి 'మన ఊరు-మాటా మంతి' కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ ఈరోజు ప్రారంభిస్తారు.**

5. **ఆంధ్రప్రదేశ్ లోని గ్రామ, వార్డు సచివాలయాలలో ఏ ఒక్క ఉద్యోగినీ తొలగించబోమని మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు.**

==========================

అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశ వ్యాప్తంగా అత్యాధునికంగా తీర్చిదిద్దన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు ప్రారంభిస్తారు. అన్ని మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దిన ఈ రైల్వేస్టేషన్లను రాజస్థాన్‌లోని బికనీర్ నుండి ప్రధానమంత్రి దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభిస్తారు. ఉత్తరప్రదేశ్‌లో 19, గుజరాత్‌లో 18, మహారాష్ట్రలో 15, తమిళనాడులో 9, రాజస్థాన్‌లో 8 అమృత్ భారత్ స్టేషన్లలతో పాటు, మధ్యప్రదేశ్‌లో ఆరు, ఛత్తీస్‌గఢ్, కర్ణాటకలో ఐదు చప్పున స్టేషన్లు ప్రజలకు అంకితం చేయనున్నారు. ఈ స్టేషన్లు ఆయా ప్రాంతాల స్థానిక సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రతిబించేలా రూపొందించారు.

కాగా వీటిలో తెలుగు రాష్ట్రాల్లో 4 రైల్వే స్టేషన్లు ఉండగా తెలంగాణలో బేగంపేట, కరీంనగర్, వరంగల్ ఆంధ్రప్రదేశ్లో తిరుపతి సూళ్లూరు పేట రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా సూళ్లూరు పేట గతి శక్తి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేషన్ మాట్లాడుతూ,

వాయిస్ ..24 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా  చంద్రబాబు నాయుడు కర్ణాటక రాష్ట్ర బెంగళూరులోని కంపెగౌడ విమానాశ్రయాన్ని సందర్శించారు. విమానాశ్రయంలో కొత్తగా ఏర్పాటు చేసిన టర్మినల్-2ను ఆయన నిన్న పరిశీలించారు. విమానాశ్రయ కార్యచరణకు సంబంధించిన వివరాలను చంద్రబాబు నాయుడు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో  ఆంధ్రప్రదేశ్ లోని విమానాశ్రయాలను ప్రపంచస్థాయి విమానాశ్రయాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.బెంగళూరు విమానాశ్రయం టర్మినల్-2ను అత్యాధునిక సౌకర్యాలతో  అభివృద్ధి చేశారని, విమానాశ్రయంలో సహజ ఉద్యానవనం ఏర్పాటు చేయడం  ఆకట్టుకుందని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

-------------------------

తెలంగాణలో హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో వర్షాల పరిస్థితిపై ముఖ్యమంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మరో మూడు రోజులు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని,  ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

-------------------------

విజయనగరంలోని భోగాపురం విమానాశ్రయాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. విశాఖపట్నంలో స్థానిక ప్రజాప్రతినిధులతో నూతన సమావేశం, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులపై మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ,

వాయిస్ .. 30 సెకన్లు

-------------------------

ప్రజా సమస్యల పరిష్కారానికి 'మన ఊరు-మాటా మంతి' కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్  ఈరోజు శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ప్రారంభిస్తారు. గుంటూరు జిల్లా మంగళగిరి క్యాంప్ కార్యాలయం నుంచి టెక్కలిలోని  సినిమా థియేటర్ తెరపై ప్రత్యక్ష ప్రసారం ద్వారా పవన్‌కల్యాణ్  ప్రజలతో ముఖాముఖి నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారు.  రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ దశలవారీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

-------------------------

హనుమాన్ జయంతి పర్వదినాన్ని ప్రజలు ఈరోజు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని హనుమంతుని ఆలయాల్లో హనుమాన్ చాలీసా రామనామ జపం వంటి ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. హనుమాన్ ఆలయాలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆంజనేయ స్వామిని దర్శించుకుంటున్నారు.

-------------------------

ఆపరేషన్ సిందూర్ విజయానికి మద్దతుగా, భారత సైనికుల పరాక్రమానికి దేశం గౌరవ వందనం తెలుపుతోంది. సాయుధ దళాలకు సంఘీభావంగా, ఆకాశవాణి వార్తా విభాగం ప్రత్యేక కథనాన్ని అందిస్తోంది. ఇందులో భాగంగా భారత్-పాక్ యుద్ధంలో కీలక పాత్ర పోషించిన హవల్దార్ అబ్దుల్ హమీద్ గురించి ఈ రోజు తెలుసుకుందాం.

వాయిస్ ..38 సెకన్లు

---------------------------

తెలంగాణ పోలీస్‌శాఖ దేశంలో ఉత్తమ గుర్తింపు తెచ్చుకోవడంలో అధికారులు, సిబ్బంది కీలకంగా వ్యవహరించారని డీజీపీ జితేందర్ పేర్కొన్నారు. ఉత్తమ పనితీరు కనబరిచిన 52 మంది అధికారులకు హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో ఆయన రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇండియన్ జస్టిస్ రిపోర్ట్-2025లో తెలంగాణా మొదటి స్థానంలో నిలవడంతోపాటు సెల్‌ఫోన్ల రికవరీలో తొలిస్థానం సాధించిందన్నారు. పోలీస్ అధికారులు నిజాయతీ, అంకితభావంతో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవడంతోపాటు రాష్ట్రానికి పేరు తీసుకురావాలని సూచించారు.

---------------------------

ఛత్తీస్‌ఘఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టులపై జరిగిన ఆపరేషన్‌కు నక్సలిజాన్ని నిర్మూలించే పోరాటంలో ఒక మైలురాయి అని హోంమంత్రి అమిత్ షా అభివర్ణించారు. నక్సల్ ఉద్యమంలో కీలక నాయకుడైన నంబాల కేశవ్ రావు అలియాస్ బసవరాజు నిన్న జరిగిన ఎదురుకాల్పుల్లో మరణించారని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆయన పేర్కొన్నారు.

మరోవైపు ఈ ఎన్‌కౌంటర్‌పై ప్రధానమంత్రి నరేంద్రమోదీ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ... ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న భద్రతా బలగాల విజయాన్ని చూసి గర్విస్తున్నానన్నారు.

---------------------------

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎమ్. వెంకట్రావు తెలియజేస్తూ,

..వాయిస్.. 26 సెకన్లు

=====================